# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | శుక్రవారం 04, సెప్టెంబర్ 2046 | పేజీలు: 4 | వెల: రూ.1



MHR TV




కొండా సురేఖ బర్తరఫ్ ఆమె

## స్వయంకృతాపరాధం

- సురేఖకు పార్టీ, ప్రభుత్వం ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న శ్రీనివాస్
- అవకాశాలను ఆమె సద్వినియోగం చేసుకోలేదని వ్యాఖ్య
- కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణ

2

# కొండా సురేఖ క్యాబినెట్ బర్తరఫ్?

మంత్రి పదవి నుంచి తొలగించాలని సీఎం సిఫార్సు

రాజీనామాకు ససేమిరా అన్న సురేఖ

గవర్నర్‌కు రేవంత్‌రెడ్డి లేఖ

సురేఖను బర్తరఫ్ చేయాలని సీఎం సిఫార్సు

సీఎం లేఖపై గవర్నర్ నిర్ణయం

చిన్నారెడ్డిపై కూడా అధిష్ఠానం చర్యలు

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగింపు

చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సుధారాణి

సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో మొదలైన వివాదం



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజీనామా చేసేందుకు ఆమె నిరాకరించడంతో బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ రాశారు. సురేఖను తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని లేఖలో కోరినట్లు సమాచారం. దీనిపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

మరోవైపు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కూడా కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు తీసుకుంది. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా జి. సుధారాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**సురేఖ వ్యవహారంలో ఏం జరిగింది?**

ఇటీవల పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె మిగతా 2లో..



## ‘సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు’

- తన వివరణ తీసుకోకుండానే బర్తరఫ్ నిర్ణయం
- ఎలాంటి తప్పు చేయలేదని కొండా సురేఖ స్పష్టం
- బర్తరఫ్ కారణం కూడా చెప్పలేదని ఆగ్రహం
- హైకమాండ్‌కు తనను తొలగించే ఉద్దేశం లేదని వెల్లడి
- రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేశారని ఆరోపణ
- రాజీనామా చేయాలంటూ ఒత్తిడి తెచ్చారని వ్యాఖ్య
- తనతో పాటు సుమంత్‌పై కుట్ర చేశారని ఆరోపణ
- పొంగులేటి, వేం నరేందర్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- సీఎం సోదరులు కక్షగట్టారని కొండా సురేఖ వ్యాఖ్య
- సుమంత్ కుటుంబాన్ని పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ

**హైదరాబాద్, (ప్రజాస్వరం):** మంత్రి పదవి నుంచి తనను తొలగించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. తన వివరణ తీసుకోకుండానే బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ సీఎం గవర్నర్‌కు లేఖ పంపిన నేపథ్యంలో కొండా సురేఖ మీడియా సమావేశం నిర్వహించారు. తనపై ఎలాంటి తప్పు లేకపోయినా.. బర్తరఫ్ చేయడానికి కారణం ఏమిటో చెప్పకుండా నిర్ణయం తీసుకోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ‘‘ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు. కానీ నా వివరణ మిగతా 2లో..



## నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

- నేపాల్‌లో వరదలకు జెప్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం
- బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు
- వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు
- జల విద్యుత్‌పై ఆధారపడిన నేపాల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బ

2

## చిన్నారెడ్డిపై వేటు..మేఘారెడ్డి ఆరోపణలే కారణమా?

- వనపర్తి ఎమ్మెల్యేపై చిన్నారెడ్డి తీవ్ర ఆరోపణలు
- డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ అధిష్ఠానంపైనా చిన్నారెడ్డి విమర్శలు
- తన పనులకు మేఘారెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపణ
- కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపాటు
- ఓపిక నశిస్తే జీవన్‌రెడ్డిలా తిరగబడతానని హెచ్చరిక
- చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్ర అభ్యంతరం



2

## ప్రైవేటు పాఠశాలల్లో 25% ఉచిత ప్రవేశాలకు కసరత్తు

మార్గదర్శకాలు సవరించనున్న ప్రభుత్వం

రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు

విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత ప్రవేశాలు

నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు

బడుగు బలహీన వర్గాల పిల్లలకు అవకాశం

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

బాలల హక్కుల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా సవరణ

పకడ్బందీ అమలుకు నిబంధనల్లో మార్పులు

16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు బాధ్యత

ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి శ్యామలరావు



2

## లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపైనా చర్యలు

పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మల్లు రవి స్పష్టం

కొండా సురేఖ, చిన్నారెడ్డి ఉదంతాలే ఇందుకు ఉదాహరణ

ఇద్దరిపై వచ్చిన ఆరోపణలతో క్రమశిక్షణ కమిటీ నివేదిక

ప్రజాస్వామ్యయుత పరిష్కారం కోసమే నిర్ణయం ఆలస్యమైంది

కోమటిరెడ్డి సోదరులపై ఫిర్యాదులు వస్తే చర్యలు ఉంటాయి

కులాల ఆధారంగా కాంగ్రెస్‌లో చర్యలు ఉండవని వెల్లడి

పార్టీ సమస్యలను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి

సురేఖ పార్టీలోనే కొనసాగాలని కోరుకుంటున్నామని వ్యాఖ్య



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** కాంగ్రెస్ పార్టీలో లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపైనా చర్యలు తప్పవని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మిగతా 2లో..



## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు

ఎంఐఎం దేశ వ్యతిరేకమనేది దుష్ప్రచారమన్న రేవంత్

ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై అసద్, అక్బర్‌తో చర్చించానని వెల్లడి

అసద్ సూచించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశం

పాతబస్తీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ

హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించడమే లక్ష్యమని వెల్లడి

**హైదరాబాద్, (ప్రజాస్వరం):** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు.

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసదుద్దీన్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై తాను అసదుద్దీన్, అక్బరుద్దీన్‌తో చర్చించినట్లు తెలిపారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి గత ప్రభుత్వం కొబ్బరి కాయ కొట్టిందే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతే పనులు ముందుకు సాగాయని చెప్పారు. ఇన్నేళ్లలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఓల్డ్‌సిటీకి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పాతబస్తీ గల్లీల్లోకి తాను మిగతా 2లో..



## మద్యం మత్తులోనే సూసైడ్ నోట్ రాశాను

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో మరో ట్విస్ట్.. మాయమైన ఐఫోన్

మద్యం మత్తులో రాశానన్న ఉదయ్

నోట్ ఇప్పుడు ఎక్కడుందో తెలియదని వెల్లడి

ఆధారాలు ఐఫోన్‌లో ఉన్నాయన్న వాదన

ఫోన్ కూడా కనిపించకపోవడంతో అనుమానాలు

**హైదరాబాద్, (ప్రజాస్వరం):** ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారంలో దర్యాప్తు కొత్త మలుపు తిరిగింది. ఆయన రాసినట్లు ప్రచారంలోకి వచ్చిన సూసైడ్ నోట్, అందులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెబుతున్న ఐఫోన్ ఇప్పుడు దర్యాప్తులో కీలకంగా మారాయి. ఈ రెండు అంశాలపై పోలీసులు దృష్టి సారించడంతో కేసులో మరిన్ని అనుమానాలు తెరపైకి వచ్చాయి. సూసైడ్ నోట్ వ్యవహారంపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉదయ్ కృష్ణారెడ్డిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను మద్యం మత్తులో ఉన్న సమయంలో ఆ నోట్ రాసినట్లు ఉదయ్ చెప్పినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఆ సూసైడ్ నోట్ తన వద్ద లేదని, అది ఎక్కడ ఉందో కూడా తెలియదని ఆయన పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే నోట్‌లో తాను ప్రస్తావించిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ఐఫోన్‌లో భద్రపరిచినట్లు ఉదయ్ చెప్పినట్లు సమాచారం. దీంతో ఆ ఫోన్ కోసం మిగతా 2లో..

## కొండా సురేఖపై వేటుకు అసలు కారణాలు ఇవేనా?

సుస్మిత వ్యాఖ్యలే కీలకమా..

కొండా కుటుంబం వ్యవహారశైలిపై అసంతృప్తి ఉందా?

సుస్మిత వ్యాఖ్యలతో ముదిరిన కాంగ్రెస్ అంతర్గత వివాదం

పరకాల టికెట్ అంశమే తాజా రచ్చకు కేంద్రబిందువు

సీఎం రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు

కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన క్రమశిక్షణ కమిటీ

కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదన్న సురేఖ వివరణ

వివరణపై క్రమశిక్షణ కమిటీ సంతృప్తి చెందలేదన్న ప్రచారం

సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేయడంపై కాంగ్రెస్‌లో ఆగ్రహం

పలువురు ఎమ్మెల్యేలు, నేతలు కొండా కుటుంబాన్ని తప్పుబట్టిన వైనం

హైకమాండ్‌తో సీఎం రేవంత్ వరుస చర్చల తర్వాత కీలక నిర్ణయం



2

## మోదీని అడిగే దమ్ముందా?..

### తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్

మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలని సూచన

కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలని డిమాండ్

తెలంగాణకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపణ

మెట్రో, నవోదయ, కేంద్రీయ పాఠశాలల అంశాలు ప్రస్తావన

ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా మిగతా 2లో..

# మోదీని అడిగే దమ్ముందా?..

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు.
తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు.
బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు.
గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు.
తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

## చిన్నారెడ్డిపై వేటు.. మేఘారెడ్డి ఆరోపణలే కారణమా?

- **వనపర్తి ఎమ్మెల్యేపై చిన్నారెడ్డి తీవ్ర ఆరోపణలు**
- **డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని వ్యాఖ్య**
- **కాంగ్రెస్ అధిష్ఠానంపైనా చిన్నారెడ్డి విమర్శలు**
- **తన పనులకు మేఘారెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపణ**
- **కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపాటు**
- **ఓపిక నశిస్తే జీవన్‌రెడ్డిలా తిరగబడతానని హెచ్చరిక**
- **చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్ర అభ్యంతరం**
- **ఎవరికి డబ్బులు ఇచ్చారో నిరూపించాలని ఎమ్మెల్యే సవాల్**
- **క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేసిన మేఘారెడ్డి**
- **చివరకు ప్రణాళికా సంఘం పదవి నుంచి చిన్నారెడ్డి ఔట్**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ కాంగ్రెస్‌లో వనపర్తి పంచాయితీ చివరకు చిన్నారెడ్డి పదవికి ఎసరు పెట్టింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న జి. చిన్నారెడ్డిని ఆ పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మిని నియమించింది. చిన్నారెడ్డి ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై, కాంగ్రెస్ అధిష్ఠానంపై చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.
ఆగస్టు 16న వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన చిన్నారెడ్డి.. మేఘారెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. డబ్బులు ఇచ్చి మేఘారెడ్డి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని ఆరోపించారు. తనకు టికెట్ ఇవ్వకుండా డబ్బులకు ఆశపడి అధిష్ఠానం వ్యవహరించిందని వ్యాఖ్యానించారు.
మేఘారెడ్డి తన పనులకు అడ్డుపడుతున్నారని, తన అనుచరులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తన ఓపిక నశించి మరో జీవన్‌రెడ్డిలా తిరగబడతానని హెచ్చరించారు.
ఈ వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నానన్న ఆరోపణలను ఖండించారు. తాను ఎవరికి డబ్బులు ఇచ్చానో చిన్నారెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. చిన్నారెడ్డి పార్టీపై, ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు.
అంతేకాక చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాలని మేఘారెడ్డి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి కూడా ఫిర్యాదు చేశారు. చిన్నారెడ్డికి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసి ఆయన వివరణను పరిశీలించింది.
చిన్నారెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని, పార్టీలోని కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాన్ని మాత్రమే ప్రస్తావించానని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ వివాదం సద్దుమణగలేదు. చివరకు చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
వనపర్తి కాంగ్రెస్‌లో చాలాకాలంగా కొనసాగుతున్న చిన్నారెడ్డి-మేఘారెడ్డి విభేదాలు బహిరంగ ఆరోపణల స్థాయికి చేరడం.. పార్టీ క్రమశిక్షణ కమిటీ జోక్యం చేసుకోవడం.. చివరకు చిన్నారెడ్డి పదవి కోల్పోవడంతో ఈ ఎపిసోడ్ కీలక మలుపు తిరిగింది.

## ప్రైవేటు పాఠశాలల్లో 25%ఉచిత ప్రవేశాలకు కసరత్తు

- **మార్గదర్శకాలు సవరించనున్న ప్రభుత్వం**
- **రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు**
- **విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత ప్రవేశాలు**
- **నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు**
- **బడుగు బలహీన వర్గాల పిల్లలకు అవకాశం**
- **సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం**
- **బాలల హక్కుల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా సవరణ**
- **పకడ్బందీ అమలుకు నిబంధనల్లో మార్పులు**
- **16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు**
- **పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు బాధ్యత**
- **ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి శ్యామలరావు**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాల మార్గదర్శకాలను సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియాను చైర్‌పర్సన్‌గా 16 మంది సభ్యులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం రాష్ట్రంలోని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ప్రస్తుత మార్గదర్శకాలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ ఏడాది జనవరి 13న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ప్రస్తుత నిబంధనల్లో మార్పులు చేయనున్నారు. ఉచిత ప్రవేశాల ప్రక్రియను మరింత పకడ్బందీగా అమలు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించేందుకు కమిటీ పనిచేయనుంది.
పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియా ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సంబంధిత విభాగాలకు చెందిన అధికారులు, నిపుణులతో కూడిన కమిటీ ప్రస్తుత నిబంధనలను పరిశీలించి అవసరమైన సవరణలను ప్రతిపాదించనుంది.



# కొండా సురేఖ క్యాబినెట్ బర్తరఫ్?

మొదటిపేజీ తరువాయి

సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో వివరణ ఇవ్వాలంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.
దీనికి సురేఖ తన వివరణను పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవని, వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. ఇదే సమయంలో వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా వివాదానికి కారణమయ్యాయి. ఆయనకు కూడా క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలను పీసీసీ అధిష్ఠానానికి పంపింది.
గత రెండు రోజులుగా సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ముఖ్యనేతలు అధిష్ఠానంతో చర్చలు జరిపినట్లు సమాచారం. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండా సురేఖ వ్యవహారం గతంలోనూ వివాదాలకు దారితీసింది. అయితే తాజా పరిణామంలో ఆమెపై చర్య తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి కూడా చర్యకు అనుకూలంగా ఉండటంతోపాటు, పీసీసీ క్రమశిక్షణ కమిటీ సైతం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసిన నేపథ్యంలో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కొండా సురేఖపై వేటుకు అసలు కారణాలు ఇవేనా?

- **సుస్మిత వ్యాఖ్యలే కీలకమా.. కొండా కుటుంబం వ్యవహారశైలిపై అసంతృప్తి ఉందా?**
- **సుస్మిత వ్యాఖ్యలతో ముదిరిన కాంగ్రెస్ అంతర్గత వివాదం**
- **పరకాల టికెట్ అంశమే తాజా రచ్చకు కేంద్రబిందువు**
- **సీఎం రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు**
- **కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన క్రమశిక్షణ కమిటీ**
- **కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదన్న సురేఖ వివరణ**
- **వివరణపై క్రమశిక్షణ కమిటీ సంతృప్తి చెందలేదన్న ప్రచారం**
- **సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేయడంపై కాంగ్రెస్‌లో ఆగ్రహం**
- **పలువురు ఎమ్మెల్యేలు, నేతలు కొండా కుటుంబాన్ని తప్పుబట్టిన వైనం**
- **హైకమాండ్‌తో సీఎం రేవంత్ వరుస చర్చల తర్వాత కీలక నిర్ణయం**
- **రాజీనామాకు నిరాకరించడంతో బర్తరఫ్‌కు రంగం సిద్ధం**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

కాంగ్రెస్‌లో కొండా సురేఖ వ్యవహారం చివరకు ఆమె మంత్రి పదవికే ఎసరు పెట్టింది. సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌కు లేఖ పంపడంతో ఈ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. తాజా పరిణామాలను పరిశీలిస్తే.. కేవలం ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలే బర్తరఫ్‌కు కారణమా? లేక కొండా కుటుంబం వ్యవహారశైలిపై చాలా కాలంగా పార్టీలో ఉన్న అసంతృప్తి కూడా నిర్ణయంలో కీలక పాత్ర పోషించిందా? అనే చర్చ జరుగుతోంది.

**పరకాల టికెట్ నుంచి మొదలైన వివాదం**

తాజా వివాదానికి ప్రధాన కారణం పరకాల నియోజకవర్గం టికెట్ అంశం. అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికే భవిష్యత్తులోనూ టికెట్ ఇవ్వాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆమె సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్‌లో దుమారం రేపింది.
సుస్మిత వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవేనని, వాటికి తనను బాధ్యురాలిని చేయడం సరికాదని కొండా సురేఖ పార్టీకి వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ఈ వ్యవహారం అక్కడితో ఆగలేదు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సైతం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.

**సొంత ప్రభుత్వంపైనే విమర్శలు**

కొండా కుటుంబం నుంచి వరుసగా వస్తున్న విమర్శలు కాంగ్రెస్‌లోని పలువురు నేతలకు అసహనం కలిగించినట్లు తెలుస్తోంది. సొంత ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై బహిరంగంగా విమర్శలు రావడం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని పలువురు ఎమ్మెల్యేలు, నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొండా కుటుంబం వ్యవహారశైలిపై చాలాకాలంగా పార్టీలో అసంతృప్తి ఉందనే వాదన కూడా తెరపైకి వచ్చింది.
ఈ నేపథ్యంలోనే సురేఖపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నాయకత్వం హైకమాండ్‌కు నివేదించినట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సహా పలువురు నేతల అభిప్రాయాలను అధిష్ఠానం పరిగణనలోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి.

**రాజీనామాకు నిరాకరణ..**
**బర్తరఫ్‌కు దారితీసిన పరిస్థితి**

చివరికి సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి. ఆమె స్వచ్ఛందంగా రాజీనామా చేసేందుకు నిరాకరించడంతో సీఎం రేవంత్‌రెడ్డి బర్తరఫ్ సిఫార్సుతో గవర్నర్‌కు లేఖ పంపారు.
అయితే సురేఖ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను అంగీకరించడం లేదు. తన వివరణ తీసుకోకుండానే నిర్ణయం తీసుకున్నారని, తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను ఎలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తనపై కక్షసాధింపు చర్యలు జరిగాయని ఆమె ఆరోపించారు.
అందుకే సురేఖ బర్తరఫ్‌ను ఒక్క సంఘటనకు పరిమితం చేయడం కంటే.. సుస్మిత వ్యాఖ్యలు తక్షణ ట్రిగ్గర్‌గా, కొండా కుటుంబం-కాంగ్రెస్ నాయకత్వం మధ్య చాలాకాలంగా పేరుకుపోయిన విభేదాలు నేపథ్యంగా ఉన్నాయని రాజకీయ పరిణామాలు సూచిస్తున్నాయి.

## లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపైనా చర్యలు

మొదటిపేజీ తరువాయి



మల్లు రవి స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై తీసుకున్న చర్యలే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. పార్టీ లైన్ దాటినందుకే వారిని పదవుల నుంచి తొలగించినట్లు తెలిపారు.
కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై క్రమశిక్షణ కమిటీ నివేదిక రూపొందించి కాంగ్రెస్ అధిష్ఠానానికి అందజేసిందని మల్లు రవి తెలిపారు. ఇద్దరి వ్యాఖ్యలను పరిశీలించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌కు స్పష్టమైన సందేశం వెళ్లేలా చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో నిర్ణయం ఆలస్యం కావడానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విదేశాల్లో ఉండటమే కారణమని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రెండుసార్లు కలిసే అవకాశం ఇచ్చారని, ఆ సమయంలో కొండా సురేఖ తన వాదనను అధిష్ఠానం ముందు వినిపించారని చెప్పారు. వారిద్దరి మధ్య ఏం చర్చలు జరిగాయో తనకు తెలియదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి చర్యలు తీసుకునే వ్యక్తి అయితే నేరుగా చర్యలు తీసుకునేవారని మల్లు రవి అన్నారు. కాంగ్రెస్‌లో అలాంటి విధానం ఉండదని చెప్పారు. మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు.
ముఖ్యమంత్రిపై తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఖండించలేదని మల్లు రవి విమర్శించారు. సురేఖపై తనకు ఫిర్యాదులు అందాయని, కోమటిరెడ్డి సోదరులపై ఫిర్యాదులు వచ్చినా వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సురేఖ, మురళీ, చిన్నారెడ్డిపై వ్యక్తిగతంగా తనకు వ్యతిరేకత లేదని, సురేఖ చేసిన తప్పుల ఆధారంగానే చర్యలు తీసుకున్నామని చెప్పారు. కులాల ఆధారంగా పార్టీలో చర్యలు ఉండవని మల్లు రవి స్పష్టం చేశారు. తనపై కుట్ర జరిగిందని కొండా సురేఖ భావిస్తే తానేమీ చేయలేనన్నారు. సీఎంపై ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే వాటిని ఖండించాల్సిన బాధ్యత కేబినెట్ మంత్రిపై ఉంటుందని చెప్పారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు తప్పని ఖర్గే వద్ద కూడా సురేఖ చెప్పలేదని పేర్కొన్నారు.
పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే జిల్లా అధ్యక్షుడు, పీసీసీ అధ్యక్షుడి నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మల్లు రవి తెలిపారు. రేవంత్‌రెడ్డి టికెట్ల ప్రకటన, సీఎంగా తానే కొనసాగుతానని చేసిన వ్యాఖ్యలు పార్టీ నేతలు, కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకేనని చెప్పారు. వాటిని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. సీఎంగా ఎవరుండాలి, టికెట్ ఎవరికి ఇవ్వాలనే అంశాలపై తుది నిర్ణయం కాంగ్రెస్ హైకమాండ్‌దేనని స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రిగా తొలగించినప్పటికీ ఆమె కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము కోరుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్న విషయాన్ని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## కొండా సురేఖ బర్తరఫ్ ఆమె స్వయంకృతాపరాధం

- **సురేఖకు పార్టీ, ప్రభుత్వం ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న శ్రీనివాస్**
- **అవకాశాలను ఆమె సద్వినియోగం చేసుకోలేదని వ్యాఖ్య**
- **కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణ**

హైదరాబాద్, (ప్రజాస్వరం):



మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించడం పూర్తిగా ఆమె స్వయంకృతాపరాధమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం సురేఖకు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ, వాటిని ఆమె సద్వినియోగం చేసుకోలేకపోయారని విమర్శించారు. సొంత కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో సురేఖ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ, ఆమె కుటుంబ సభ్యులు పదేపదే తీవ్రస్థాయిలో బహిరంగ విమర్శలు చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించారని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలోనూ వారిని వారించకపోవడం సురేఖ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లతో కూడిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ఈ కఠిన నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అధిష్ఠానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారంటూ సురేఖ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు.
అలాగే, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి తప్పించబడిన సీనియర్ నేత జి. చిన్నారెడ్డి అంశాన్ని కూడా ఈ సందర్భంగా విప్ ప్రస్తావించారు. చిన్నారెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవమని, గతంలో ఆయన గెలుపు కోసం రేవంత్ రెడ్డి శ్రమించారని గుర్తుచేశారు. అయితే ఎంతటి సీనియర్ నాయకులైనా సరే... పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్ఠానం తేల్చిచెప్పినందుకే ఈ కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు

మొదటిపేజీ తరువాయి

తప్ప మరెవరూ రాలేదన్నారు.
అసద్ చెప్పిన పనులకు వెంటనే అనుమతులు ఓల్డ్‌సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏది సూచించినా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. పాతబస్తీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. పెద్దలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

**హిందూ, ముస్లింలు కలిసి ఉండాలి**

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

## 'సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు'


మొదటిపేజీ తరువాయి

తీసుకోకుండానే బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు'' అని వ్యాఖ్యానించారు.
తనను మంత్రి పదవి నుంచి తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదని, ఈ విషయం తనకు వంద శాతం తెలుసని సురేఖ పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపించారు. ''ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేశారు'' అని అన్నారు.
తనతో పాటు మాజీ ఓఎస్డీ సుమంత్‌పై కూడా కుట్ర జరిగిందని సురేఖ ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతి రెడ్డిలు తనపై కక్షగట్టారని ఆరోపించారు. తనకు తెలియకుండానే మాజీ ఓఎస్డీ సుమంత్‌ను తప్పించారని ఆమె అన్నారు. పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి సుమంత్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొండా సురేఖ ఆరోపించారు.

## నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

- **నేపాల్‌లో వరదలకు జెహ్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం**
- **బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు**
- **వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు**
- **సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు**
- **జల విద్యుత్‌పై ఆధారపడిన నేపాల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బ**

నేపాల్, (ప్రజాస్వరం):



నేపాల్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదల ధాటికి ఆ దేశంలోని జల విద్యుత్ రంగం తీవ్రంగా దెబ్బతింది. చైనా సరిహద్దుకు సుమారు 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న గల్ఛి ప్రాంతంలోని 'జెహ్రే' పవర్ సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగి బురదలో కూరుకుపోయింది.
త్రిశూలి నదికి ఆనుకొని ఉన్న ఈ విద్యుత్ కేంద్రం మొత్తం బురదమయమైంది. ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర యంత్ర పరికరాలు ధ్వంసమై బురదలో కూరుకుపోయాయి. ప్రస్తుతం నేపాల్ సైనిక దళాల సహాయక చర్యల్లో నిమగ్నమై, బురదలో కూరుకుపోయిన యంత్రాలను వెలికితీసేందుకు శ్రమిస్తున్నాయి.
నదీ తీరం వెంబడి ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ తీగలు వరద ఉద్ధృతికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. వరద సంభవించిన సమయంలో విధుల్లో ఉన్న రమేశ్ అనే ఎలక్ట్రీషియన్ ఆ భయానక పరిస్థితులను వివరించారు. "ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తోందన్న హెచ్చరికలతో ప్రాణాలు కాపాడుకోవడానికి కొండపైకి పరుగులు తీశాం. చూస్తుండగానే నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగి, సబ్‌స్టేషన్‌ను పూర్తిగా ముంచేసింది" అని ఆయన తెలిపారు. స్టేషన్ గోడలపై పైకప్పు వరకు కనిపిస్తున్న నీటి మరకలు వరద బీభత్సాన్ని చాటిచెబుతున్నాయి.
ఈ విపత్తు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా వివిధ జల విద్యుత్ ప్రాజెక్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సుమారు 900 మంది కార్మికులు, ఉద్యోగుల ఆచూకీ ఆగస్టు 26 నుంచి లభించడం లేదు. వీరిలో అధిక శాతం మంది సొరంగాల్లో చిక్కుకుపోయి ఉంటారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సహాయక చర్యల్లో నేపాల్ బృందాలకు భారత్, చైనాలకు చెందిన నిపుణులు కూడా సహకరిస్తున్నారు. జల విద్యుత్ ఉత్పత్తి, ఎగుమతులపైనే ప్రధానంగా ఆధారపడే నేపాల్ ఆర్థిక వ్యవస్థకు ఈ విపత్తు పెను సవాలుగా మారింది.



# విద్యార్థులకు యూనిఫార్మ్ లు పంపిణీ

**ప్రజాస్వరం, మాసాయిపేట :**

మెదక్ జిల్లా మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట్ గ్రామపంచాయతీ స్కూల్ లో విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ స్టేషన్ శీను ఆధ్వర్యంలో జరుగగా స్కూల్ ఉపాధ్యాయు రాలు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ , వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# 41 ఏళ్ల సేవలకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు

**(ప్రజాస్వరం)మేడ్చల్:**

మేడ్చల్‌లో 41 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన వృత్తి విద్యా ఉపాధ్యాయుడు రామ్ మోహన్ రావు సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్ ప్రశంసా పత్రాన్ని జారీ చేశారు. గురువారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మేడ్చల్ ప్రధానోపాధ్యాయుడు అనంత పద్మనాభం చేతుల మీదుగా రామ్ మోహన్ రావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

# తూప్రాన్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు....

- **గోపిక కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు....**

**ప్రజాస్వరం, తూప్రాన్, 03 సెప్టెంబర్ :**

మెదక్ జిల్లా తూప్రాన్ 5 వ వార్డు విద్యానగర్ కాలనిలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం రోజున ముందస్తుగా వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు, చిన్నారులు కృష్ణుడి వేషధారణలో దంతేపల్లి రుద్రాన్ష్ గోపికల వేశాధారణలో చిన్నారులు దంతెపల్లి శ్రీయన్సీ, బిల్వని లు అందరిని అలరించి మురిపించారు బాలకృష్ణులు అత్యంత ఉత్సాహంగా ఉట్టికొట్టి ఆకట్టుకున్నారు. దంతెపల్లి కుటుంబ సభ్యులు మన సంస్కృతి సాంప్రదాయాల వేడుకల విశిష్టతను చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మి నారాయణ,దంతెపల్లి నాగరాజు, లక్షణ, జాముున, నిశ్చయ్, విహాన్స్, మహేష్, సవిత పాల్గొన్నారు.




# గణేష్ మండప నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి: జవహర్ నగర్ సిఐ సైదులు

**జవహర్ నగర్, సెప్టెంబర్ 3,(ప్రజాస్వరం):**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో గణేష్ నిర్వాహకుల సమన్వయ కమిటీ సమావేశం గురువారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ నిర్వహించారు. కార్యక్రమంలోని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ విగ్రహ నిర్వాహకులకు పాటించవలసిన నియమ నిబంధనలు, సూచనలు జవహర్ నగర్ సిఐ సైదులు నిర్వాహకులకు తెలియజేశారు. గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అదేవిధంగా మండపాలు నిర్మించేటప్పుడు జాగ్రత్త తీసుకోవాలని అదేవిధంగా మండపాల దగ్గర సీసీ కెమెరాలు బిగించుకోవాలని ఏవైనా అనుమానస్పద వ్యక్తులు కనబడితే పోలీస్ స్టేషన్ లో వెంటనే సమాచారం అందించాలని సీఐ సైదులు నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై రాము మరియు సెక్టార్ ఎస్సైలు రవిబాబు ,రమేష్ పోలీసు సిబ్బంది, గణేష్ పండగ నిర్వాహకులు పాల్గొన్నారు.








# వంటావార్పుకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**ప్రజాస్వరం, మనోహరాబాద్ :**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాన్ని నిరసిస్తూ గజ్వేల్ లో బీఆర్ఎస్ నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి మనోహరాబాద్ మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, రైతు రుణమాఫీ,రైతుభరోసాహామీలనువెంటనేఅమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల బీ ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు శేఖర్ గౌడ్, కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ నూకల వెంకటేష్, దండుపల్లి మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, కొండాపూర్ పార్టీ మాజీ అధ్యక్షులు సురేష్, రంగాయపల్లి పార్టీ మాజీ అధ్యక్షులుబాబు,ఆత్మకమిటీమాజీడైరెక్టర్ బిక్షపతి, మంగ్యానాయక్,మనోహరాబాద్ మాజీఅధ్యక్షులు నరేందర్ గౌడ్, నాయకులు, దుర్గేష్ యాదవ్,శైలెందర్ కుమార్, గౌడ్,సంతోష్ యాదవ్, మండల



పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రతన్ లాల్ లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# ప్రజలకు రావాల్సిన ప్రతి బాకీ వసూలు చేస్తాం: పైలెట్ రోహిత్‌రెడ్డి

- **కాంగ్రెస్ 6 గ్యారెంటీలపై పైలెట్ రోహిత్‌రెడ్డి సమరశంఖం**
- **420 హామీల ఫ్లెక్సీతో భారీ ర్యాలీ..**
- **భారీ ఫ్లెక్సీతో ఇందిరా చౌక్ రౌండప్..**

**తాండూర్, సెప్టెంబర్ 02 (ప్రజా స్వరం ప్రతినిధి ):**

హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు.. హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు.. ఇక మాటలు వినేది లేదు.. బాకీలు చెల్లించే వరకు పోరాటం ఆగదు అంటూ తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది.. ఆ బాకీని ప్రజలే వసూలు చేసుకోవాలి అంటూ పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం తాండూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం భారీ రాజకీయ ప్రదర్శనగా మారింది. తాండూర్ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభమైన కార్యక్రమం.. ఇందిరాచౌక్ వరకు వేలాది మందితో సాగిన భారీ ర్యాలీతో పట్టణం గులాబీమయంగా మారింది.

ముందుగా తాండూర్ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, వాటి అమలులో వైఫల్యాలను పొందుపరిచిన "తాండూర్ చార్జ్‌షీట్"ను, అలాగే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీలను వివరించే "బాకీ కార్డు"ను పైలెట్ రోహిత్‌రెడ్డి విడుదల చేశారు.

అనంతరం వందలాదిగా తరలివచ్చిన తాండూర్ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి 420 హామీలను ప్రస్తావించే భారీ ఫ్లెక్సీతో ఇందిరాచౌక్ వైపు భారీ ర్యాలీగా బయలుదేరారు.

తాండూర్ పట్టణం మొత్తం గులాబీమయంగా మారింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఇందిరాచౌక్ జనసంద్రంగా మారింది. 420 హామీల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ఇందిరాచౌక్ చుట్టూ రౌండప్ నిర్వహించారు. భారీ జన సందోహంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. బస్సుల్లో వెళ్తున్న ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ

ముందుగా ఇంత భారీ సంఖ్యలో తరలివచ్చిన తాండూర్ ప్రజలకు శిరస్సు వంచి అభివాదం చేస్తున్నా. మీ పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. 100 రోజుల్లో 420 హామీలు అమలు చేస్తామని చెప్పి దాదాపు 1000 రోజులు అవుతుంది. హామీలు అమలు చేయకుండా ప్రజలను తిప్పలు పెడుతున్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మిన తాండూర్ ప్రజలు మోసపోయారు అని మండిపడ్డారు.

**మహిళలకు రూ.82,500 బాకీ**

మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చారు. 33 నెలలు గడిచాయి. అంటే ఒక్కో మహిళకు రూ.82,500 బాకీ పడ్డారు" అని రోహిత్‌రెడ్డి లెక్క చెప్పారు.

**పెన్షన్ రూ.4 వేలు అన్నారు.. బాకీ ఎంత?**

వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.

మీకు రూ.4 వేల పెన్షన్ వస్తుందా? అంటూ సభలోని ప్రజలను ప్రశ్నించగా.. "రావడం లేదు" అంటూ ప్రజలు బలంగా స్పందించారు. 33 నెలలకు ఒక్కొక్కరికి సుమారు రూ.66 వేల బాకీ పడ్డారని రోహిత్‌రెడ్డి తెలిపారు.

దివ్యాంగులకు నెలకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, వారికి కూడా 33 నెలలకు సుమారు రూ.66 వేల బాకీ పడ్డారని అన్నారు.

**తులం బంగారం ఎక్కడ?**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో మనోహర్ రెడ్డి గొప్పలు చెప్పారు. మీలో ఎవరికైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వలేదని సమాధానం ఇవ్వడంతో.. ఇదే కాంగ్రెస్ ఇచ్చిన హామీల అసలు పరిస్థితి అని వ్యాఖ్యానించారు.

**కనీసం స్కూటీ బొమ్మ అయినా ఇచ్చారా?**

ప్రతి విద్యార్థినికి స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేస్తూ..

స్కూటీ ఇచ్చారా? కనీసం స్కూటీ బొమ్మ అయినా ఇచ్చారా? అంటూ రోహిత్‌రెడ్డి ప్రశ్నించారు.

ప్రజల నుంచి "లేదు" అనే సమాధానం రావడంతో కాంగ్రెస్ హామీల అమలు తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.

యువతకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.12 వేల బాకీ ఉందని తెలిపారు.

ప్రతి విద్యార్థికి విద్యాభరోసా కింద రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారని, ఆ హామీ కూడా అమలు




కాలేదని విమర్శించారు.

**రైతుల విషయంలోనూ మాట తప్పారు**

బీఆర్ఎస్ హయాంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉండేదని రోహిత్‌రెడ్డి అన్నారు.

రైతు భరోసా పెంచుతామని చెప్పారు. మాట తప్పారు. నాలుగు ఎకరాల రైతుకు రూ.1.02 లక్షల రూపాయలు బాకీ పడ్డారు అని అన్నారు.

రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, ప్రతి వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు.

ఆరు పంటలకు కలిపి రూ.75 వేల వరకు రైతులకు బాకీ పడ్డారు అని తెలిపారు.

రూ.500 గ్యాస్ సిలిండర్ ఎక్కడ?

గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.

రూ.500కే గ్యాస్ సిలిండర్ వస్తుందా? అని సభలోని ప్రజలను ప్రశ్నించగా.. రావడం లేదని ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీని ఇక ప్రజలే వసూలు చేసుకోవాలి అని రోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

**ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ బాకీ పడింది**

ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ వర్గాన్ని చూసినా కాంగ్రెస్ ఏదో ఒక హామీ ఇచ్చింది. కానీ ఆ హామీల అమలులో ప్రజలను మోసం చేసింది. అందుకే తెలంగాణ ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది అని రోహిత్‌రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేను నిలదీయాలి

ఇకపై కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేను, నాయకులను ప్రజలు కనపడిన చోట ఎక్కడికక్కడ నిలదీయాలి. మీకు ఇచ్చిన హామీ ఏంటి? అమలు చేసినది ఏంటి? అని ప్రశ్నించాలి అని పిలుపునిచ్చారు.

ప్రశ్నించే గొంతులను అణచలేరు

అధికారంలో ఉన్నామని ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతున్నారని, అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని రోహిత్‌రెడ్డి ఆరోపించారు.

అక్రమ కేసులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ భయపడరు. ప్రజల కోసం పోరాటం చేస్తాం. ప్రజల గొంతుగా నిలబడతాం అని స్పష్టం చేశారు.

**తెలంగాణ సాధించిన స్ఫూర్తితో.. హామీలు సాధించే వరకు పోరాటం**

సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రోళ్లపై ఉద్యమం చేసి, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని రోహిత్‌రెడ్డి గుర్తుచేశారు.

అప్పుడు తెలంగాణ కోసం కొట్లాడాం. ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల కోసం కొట్లాడాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీలు అమలు అయ్యే వరకు ఉద్యమంలా పోరాటం చేయాలి అని పిలుపునిచ్చారు.

**తాండూర్ కోసం నేను ముందుంటా**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి తాండూర్ ప్రజలకు తాను అండగా ఉంటానని రోహిత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

మీ తరపున కొట్లాడటానికి నేను ముందుంటా. మీ సమస్యలపై ప్రశ్నిస్తాం. మీకు రావాల్సిన హక్కుల కోసం పోరాడుతాం అని అన్నారు.

**ఈరోజు నుంచి ఉద్యమం మొదలు**

ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని రోహిత్‌రెడ్డి హెచ్చరించారు.

హామీలు నెరవేర్చకపోతే తెలంగాణ ప్రజల ఉసురు, ప్రతి ఒక్కరి శాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు.ఈరోజు నుంచి ఉద్యమ పోరాటం ప్రారంభమైంది. హామీలు అమలు అయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే తాండూర్ ప్రజలకు న్యాయం జరుగుతుంది అని పైలెట్ రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. సీనియర్ నాయకులు రాజు గౌడ్, శ్రీనివాసచారి, నియోజకవర్గం వివిధ మండలాల అధ్యక్షులు నరేందర్ గౌడ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ దీప, నాయకులు శోభా రాణి, పరిమళ, మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సంతోష్ గౌడ్, బాశరత్ తదితరులు పాల్గొన్నారు.











# రైతుల కళ్లల్లో కన్నీళ్లు.. కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన..

- **15 వేల రైతుబంధు ఏమైంది?**
- **రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి...**
- **కేసీఆర్ పాలన కోసం రైతుల**
- **ఎదురుచూపులు..**
- **యాప్‌లో యూరియా.. చేతికందని ఎరువు...**
- **రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరి...**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి**








**మెదక్ సెప్టెంబర్ 03 (ప్రజా స్వరం)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, వ్యవసాయ, సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు.. దాదాపు వెయ్యి రోజులు పూర్తయినా రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద వంటవార్పు నిర్వహించారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొని మాట్లాడా రు. సదస్సుకు తరలివచ్చిన ప్రతి రైతుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు పోరాడి, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మలు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడంతో పాటు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేశామని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఎంతో చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతి కల్పించడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేశారని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. యూరియా యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపుతున్నా.. దుకాణాలకు వెళ్తే ఎరువు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రతి రైతు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసి యాప్ ఉపయోగించడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. యూరియా పంపిణీ ప్రక్రియను రైతులకు సులభతరం చేయాలని, యాప్ నిబంధనలను తొలగించి సాధారణంగా దుకాణాల్లోనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుబంధు కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతుబీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను కూడా మోసం చేశారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేరుతో ఒకవైపు ప్రచారం చేసుకుంటూ మరోవైపు టికెట్ ధరలు పెంచారని, బస్సుల సంఖ్య తగ్గించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని విమర్శించారు. రైతుల కష్టాలను చూసి కేసీఆర్ గుండె తల్లడిల్లుతోందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సులు, ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, సాగునీటి రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. యూరియా పంపిణీలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన కార్యక్రమాలను వారు వివరించారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి వసతుల కల్పన వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరఫున పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.









EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999